క్లుప్తంగా

కుక్క, పాము కాటుపై అవగాహన

పెదకూరపాడు: కుక్క, పాము కాటు వల్ల ఏటా అధిక సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మంది ఆసుపత్రులకు వెళ్లకుండా నాటు వైద్యాన్ని ఆశ్రయించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.విద్య అన్నారు. శనివారం ఆసుపత్రిలో కుక్క, పాము కాటుకు తీసుకోవలసిన తక్షణ చర్యలపై వైద్యులు రమేష్, చైతన్యలతో కలసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. రోగులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అమరావతి: తాడేపల్లి నుంచి తాడికొండ 132కేవీ లైన్ సామర్థ్యం పెంచుతున్న కారణంగా ఆదివారం మండల పరిధిలోని అన్నిగ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ ఏఈ పి.రవికిరణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5గంటల వరకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

షిర్డి సాయి జన్మదినోత్సవం

అమరావతి: శ్రీ షిర్డిసాయి-పర్తిసాయి కపోతేశ్వర ధ్యాన మందిరంలో సాయినాథుని జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బాబాకు సుప్రభాత సేవ, నగర సంకీర్తన, హారతిని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తులందరూ కలశాలతో కృష్ణా నదీ జలాలను ఊరేగింపుగా మందిరానికి తెచ్చి సాయినాథునికి మహాభిషేకం నిర్వహించారు. భగవాన్ సత్యసాయి సేవా సమితి అధ్వర్యంలో వేంకటేశ్వర కల్యాణం నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు.

ఇళ్ల నిర్మాణాలపై వివరాల సేకరణ

అచ్చంపేట: నిర్మాణం ఆగిపోయిన ఇళ్లను పూర్తి చేయడం, స్థలం ఉండి ఇల్లు లేని వారి కోసం ప్రభుత్వం మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమం చేపట్టిందని తహసీల్దారు జి.శ్రీనివాసయాదవ్ అన్నారు. కోనూరులో శనివారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో ఇళ్ల స్థలాల మంజూరు, ఇళ్ల నిర్మాణ దశలో, నిర్మించుకోని వారి వివరాలు, అందుకు గల కారణాలను, బిల్లులు మంజూరు తదితర విషయాలను విశ్లేషించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేబుల్ వైర్ చోరీ వ్యక్తుల అరెస్ట్

ముప్పాళ్ళ: మండలంలోని నార్నెపాడు గ్రామంలో ఎయిర్ టెల్ సెల్‌ఫోన్ టవర్ కాపర్ వైర్‌ని దొంగిలించిన కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై వి.సోమేశ్వరరావు శనివారం తెలిపారు. పెదకూరపాడు మండల కేంద్రానికి చెందిన షేక్ సుభాని, రామినేని నాగేశ్వరరావును ఉదయం నార్నెపాడు కాలవ సమీపంలో అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.48,600లు విలువ చేసే కాపర్ కేబుల్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను సీజ్ చేసి, నిందితులను రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

వ్యాస రచన పోటీలు

క్రోసూరు: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై శనివారం విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సౌజన్యంతో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సమితి కార్యదర్శి టి.సాంబశివరావు తెలిపారు. క్రోసూరు జెడ్పీ పాఠశాలలోని 8, 9 10 తరగతులు విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్ఎం గడిపర్తి రామాంజనేయులు విజేతలను ప్రకటించారు. సమితి సభ్యుడు వెల్లితోటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

సత్తెనపల్లి: మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ చలంచర్ల లక్ష్మీ తులసి అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి శనివారం తెలిపారు. అజెండాలోని అంశాలపై చర్చించి ఆమోదించడం జరుగుతుంద న్నారు. సమావేశానికి ఎక్స్ అఫీషియోగా సత్తెనపల్లి శాసనసభ్యుడు కన్నా లక్ష్మీ నారాయణ హాజరవుతారన్నారు. అన్ని వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సెక్షన్ హెడ్లు హాజరు కావాలని కోరారు.

గుమస్తాల సమస్యల పరిష్కారానికి వినతి

సత్తెనపల్లి: న్యాయవాది గుమస్తాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని న్యాయవాది గుమస్తాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంగులూరి సుబ్బారావు కోరారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను శనివారం కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ న్యాయవాదులకు మాదిరిగా న్యాయవాది గుమస్తాలకు కూడా కార్పస్ ఫండ్ రూ. 30 కోట్లు మంజూరు చేయాలన్నారు. ఇళ్లను మంజూరు చేయాలన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. నాళం బాల కృష్ణ , వల్లభాపురపు సురేష్ , ఏంట్రాప్రగడ గోపాలకృష్ణమూర్తి, పోతురాజు సాంబశివరావు, చిలుకా అంబేడ్కర్, అంగులూరి శామ్యూల్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

సత్తెనపల్లి: పట్టణంలోని వడవల్లిలో గల శ్రీ రామాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని తులసి ఆకులు, గులాబీ పూలతో పాటు వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చంద్రబాబు పాపాలు..

ప్రజలకు తగలకుండా చూడు స్వామి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన రాజకీయ, స్వప్రయోజనాల కోసం సాక్షాత్తు తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి వారి లడ్డూ ప్రసాదం పవిత్రను దెబ్బతీయడం సరికాదని వైఎస్సార్ సీపీ శ్రేణులు విచారం వ్యక్తం చేశారు. ఈ అపచారాన్ని ప్రజలకు ఆపాదించవద్దని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీవారి కరుణాకటాక్షాలు ఉండాలని శనివారం ఆలయాల్లో పూజలు చేశారు. గోవింద నామాలతో స్వామికి చేతులెత్తి మొక్కారు. పాప ప్రక్షాళన చేయాలని వేడుకొన్నారు.


అచ్చంపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్ సీపీ నాయకుల పూజలు


కోళ్లూరు ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పూజలు


క్రోసూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో నాయకుల పూజలు


దేచవరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నేతలు


అమరేశ్వరాలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు


గింజుపల్లి కోదండరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


స్వామివారికి చేతులెత్తి మొక్కుతున్న నాయకులు


పీసపాడు గ్రామంలో ప్రత్యేక పూజలు

అచ్చంపేట: స్థానిక హరిహర క్షేత్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందు మతం తలదించుకునే విధంగా శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని నిరాధార ఆరోపణలు చేయడం తగదని సీఎం చంద్రబాబుకు హితవు పలికారు. స్వామివారు మన్నించాలని, తప్పుడు ప్రచారం చేసేవారిని కనువిప్పు కలిగించాలని వేడుకొన్నారు. ఎంపీపీ గంగసాని నరశింహారెడ్డి, ఎన్‌జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీ మాజీ సభ్యులు నెల్లూరి చంద్రబాబు, సర్పంచ్ వీరబాబు, కేవీ పాలెం మాజీ సర్పంచ్ సుంకర శ్రీనివాసరెడ్డి, దళిత నాయకుడు సందెపోగు పున్నారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

- పెదకూరపాడు: 75 త్యాళ్లూరులో వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, శ్రీ కోదండరామాలయం, శ్రీకాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. గోవింద నామాలతో హైందవ ధర్మంపై జరుగుతున్న కుట్రను ఖండించారు. భక్తుల మనోభావాలను, నమ్మకాలను అవమానించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వైఎస్సార్ సెంటర్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ భూతం నరసయ్య, వెంకట గంగాధర్ రెడ్డి, హనిమిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, సుధాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నకరికల్లు: కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి లడ్డూ ప్రసాదానికి సీఎం చంద్రబాబు తెచ్చిన కళంకం తొలగిపోవాలని మండలంలోని దేచవరం గ్రామం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పూజలో పాల్గొన్నారు. ప్రజల మనిషి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై నిందలు వేస్తే చంద్రబాబుకు ఆ దేవుడే తగిన శాస్తి చేస్తాడని అన్నారు. వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుస్సేన్‌బీ బాషా, దొండేటి కోటిరెడ్డి, కోనంకి ఆదినారాయణ, పాశం పాపిరెడ్డి, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, మద్దం సురేష్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బెల్లంకొండ: కోట్లాదిమంది భక్తులు పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డూపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసత్య ఆరోపణలు దుర్మార్గమని బెల్లంకొండ జెడ్పీటీసీ సభ్యుడు గాదె వెంకటరెడ్డి అన్నారు. కోళ్లూరు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శనివారం మండల నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని, దుష్ప్రచారాలు మానుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ మర్రి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ బద్దూరి చంద్రారెడ్డి, కావూరి షేక్ దరియా, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ భద్రయ్య, సర్పంచ్ మారెళ్ళ సాంబశివరెడ్డి, దండా సత్యనారాయణ రెడ్డి, పత్తి శ్రీనివాసరావు, మౌలాలి, మేకల వెంకటేశ్వర్లు, చిన్న బాబు, మేకల లక్ష్మయ్య, రెహమాన్, భూరిషైదా, సాయి గణేష్, శివకృష్ణ, బడా బచ్చా, గాదె నర్సిరెడ్డి, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

అరెస్ట్ చేసినా తగ్గలేదు

అచ్చంపేట: వైఎస్సార్ సీపీ నాయకులు గింజుపల్లిలోని కోదండ రామాలయంలో శనివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని అడ్డుకునేందుకు పోలీసుల ద్వారా చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మాదిపాడుకు చెందిన దేవరశెట్టి శ్రీనివాసరావు వాట్సాప్ మెస్సేజ్ ద్వారా వైఎస్సార్ సీపీ నాయకులను పూజా కార్యక్రమాలకు సమాయత్తం చేసేరన్న కారణంలో అచ్చంపేట సీఐ వెంకటప్రసాద్ శనివారం ఉదయాన్నే శ్రీనివాసరావును పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. మధ్యాహ్నం వరకు స్టేషన్‌లో ఉంచి పంపేశారు. అయినా శ్రీనివాసరావు వెనక్కి తగ్గలేదు. తాను అనుకున్న విధంగా చల్లగరిగ వెంకటేశ్వరస్వామివారి దేవాలయంలో నిర్వహించాల్సిన పూజలను విరమించుకుని, గింజుపల్లిలోని కోదండ రామాలయంలో వైఎస్సార్ సీపీ నాయకుల సమక్షంలో నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని మొక్కుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎంపీటీసీ భూక్యా రమేష్‌నాయక్, బాణావత్ బుల్లానాయక్, మూడావతు భద్రియానాయక్, దేవరశెట్టి శ్రీనివాసరావు, గుడారి గోపియాదవ్, తూమాటి శ్రీను, చిట్యాల దావీదు, యాంపొంగు అబ్రహం, షేక్ కరీం, వేమవరపు ప్రకాష్ పాల్గొన్నారు.

అమరావతి: ప్రసిద్ధ శైవక్షేత్రమైన అమరావతి అమరేశ్వరునికి శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమరేశ్వరునికి రుద్రాభిషేకాలు, బాల చాముండేశ్వరి దేవికి కుంకుమ పూజలు నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ తిరుమల లడ్డూపై సీఎం చంద్రబాబు అసత్య అరోపణలు చేయడం దారుణమన్నారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే వారిని శిక్షించి, పవిత్రతను కాపాడాలని కోరుకున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం నాయకుడు ఆలా లక్ష్మీనారాయణ, ఎండ్రాయి గ్రామ సర్పంచ్ నాయుడు రాంబాబు, సేవాదళ్ నాయకుడు పాపారావు, నాయకుడు వెంపా వాసు పాల్గొన్నారు.

- క్రోసూరు: మండల వైఎస్సార్ సీపీ నాయకులు స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ,మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం పవిత్రను దెబ్బతీస్తున్న సీఎం చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని వేడుకొన్నారు. ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, మండలాధ్యక్షుడు వెలది అప్పారావు, టౌన్‌పార్టీ అధ్యక్షుడు షేక్ ఖాదర్, మాజీ సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, మాజీ యార్డు డైరక్టర్ పాశం శ్రీనివాసరెడ్డి, చిన్నబాబు, కోటిరెడ్డి, ముజావర్, రోశయ్య, వెంకటేశ్వరరావు,అంజియాదవ్, ఎంపీటీసీ వేణుగోపాలరెడ్డి, యంకయ్య, షేక్ అడితి ముస్తఫా, రహిమాన్, గోకనశ్రీనివాసరావు పాల్గొన్నారు.

పీసపాడు(క్రోసూరు): మండలంలోని పీసపాడు గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజలలో పాల్గొన్న వారిలో వైస్ ఎంపీటీసీ విప్పల వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీపీ విప్పర్ల వెంకట్రామిరెడ్డి, విప్పల రాజశేఖరరెడ్డి, మాజీ సర్పంచ్ గౌరెపాటి రాజు, గౌరెపాటి మహేష్, అల్లు కేశవరెడ్డి, నంద్యాల ఆదిరెడ్డి, కొత్తపల్లి కాశిరెడ్డి నాయకులు ఉన్నారు.

కులమతాల మధ్య చిచ్చుపెడుతున్న చంద్రబాబు

- హెరిటేజ్ నెయ్యి అమ్మకాలకు దేవుడిని అడ్డంపెట్టి రాజకీయాలు
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ

సత్తెనపల్లి: కులమతాల మధ్య సీఎం చంద్రబాబు నాయుడు చిచ్చుపెట్టి చోద్యం చూస్తున్నారని, డిక్లరేషన్ పేరుతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తిరుమలలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకోకుండా అడ్డుకున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ తీవ్రంగా మండిపడ్డారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆంజనేయస్వామికి, వేంకటేశ్వరస్వామికి పూజలు నిర్వ హించారు. ఈ కూటమి ప్రభుత్వానికి స్వామివారే తగిన బుద్ధి చెబుతారని, సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరారు.


వేంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలను తీసుకొస్తున్న నిమ్మకాయల

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ భగవంతుడిని రోడ్డుకీడ్చిన ఘనత ఒక చంద్రబాబుకే చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరావు నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెండెం బాబురావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, నాయకులు అచ్యుత శివప్రసాద్, చిలుకా జైపాల్, నల్లబోతు శివనారాయణ, బండి మల్లికార్జునరెడ్డి, గద్దం వెంకటేశ్వర్లు (బుల్లోడు), గంటా ఏసు బాబు, ఉల్లంఘుల ప్రసాద్‌బాబు, కృపాకర్, యాసారపు బాబు, శిరిగిరి వెంకట్రావు, వల్లెం నరసింహారావు, మందడపు సాయి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నకరికల్లు: గుండ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్ నివారణ, మహిళలపై దాడులు అరికట్టడంపై ఎస్ఐ చల్లా సురేష్ శనివారం అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలను అరికట్టడంలో భాగస్వాములు కావాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చి... చింత తీర్చి

పెదకూరపాడు: పెదకూరపాడు గ్రామ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాటిబండ్ల లోతట్టు వంతెన మధ్యలో భారీ గుంత ఏర్పడింది. లింగంగుంట్ల వెళ్లే మార్గంలో రెండు చోట్ల రహదారి కోతకు గురైంది. సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలో, బస్టాండ్‌లోకి ప్రవేశించే దారిలో భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడంతో సర్పంచ్ రాజు సొంత నిధులతో టిప్పర్ డస్ట్ మిశ్రమం తెప్పించి, కూలీలతో కలిసి శనివారం గుంతలు పూడ్చించారు. దీంతో గ్రామస్తులు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులకు అభినందన



అమరావతి: పాఠశాల క్రీడా సమాఖ్య ఆటల పోటీల్లో విజేతలకు స్థానిక శ్రీరామ కృష్ణా హిందూ హైస్కూల్‌లో శనివారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. వివిధ క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులు ఎస్కే మొహీద్దీన్, షేక్ యాసిన్, అర్.నాసరయ్య, నాసరయ్య, అనూష, సాయిశ్రీ,, పి.సమీరా, ఎస్కే కరిష్మా, జి.శరణ్య, కోమలి, ధనలక్ష్మిని అభినందించారు. జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో వీరు పాల్గొంటారని ఉపా. ద్యాయురాలు అనురాధ తెలిపారు. పాఠశాల పాలకవర్గ ఉపాధ్యక్షుడు పీవీ సత్యనారాయణ, హెచ్ఎం మాజేటి రాము, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పి.పద్మశ్రీ,రాజేష్, మోహనరావు తదితరులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు

క్రోసూరు: మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులకు శనివారం నులి పురుగుల నివారణ మాత్రలను మింగించే కార్యక్రమం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో చేపట్టారు. పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ పి.ధనుష్ మాట్లాడుతూ 11,250 మంది విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులు 2,600 మందికి మాత్రలు మింగించినట్లు చెప్పారు. ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు డీఎస్పీ విచారణ

పెదకూరపాడు: మండలంలోని లగడపాడు గ్రామంలో వినాయక శోభాయాత్ర సందర్భంగా ఎస్సీలపై అగ్రకుల వ్యక్తులు జరిపిని దాడికి సంబంధించి నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై సత్తెనపల్లి డీఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు శనివారం గ్రామంలో విచారణ చేపట్టారు. ఎస్సీ కులానికి చెందిన ఎర్రగొల్ల నరసింహారావు, పల్లం ఏసుపాదంపై అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. బాధితులు, సాక్షులను విచారించారు. వారి వెంట ఎస్ఐ గిరిబాబు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

గుర్రం జాషువా ఆదర్శప్రాయుడు


గుర్రం జాషువా చిత్రపటానికి నేతల నివాళి

అచ్చంపేట: ప్రజాకవి గుర్రం జాషువా నేటి తరం కవులకు ఆదర్శప్రాయుడని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిల్కా చంద్రయ్య అన్నారు. అచ్చంపేటలో గుర్రం జాషువా 129వ జయంతి ఉత్సవాలు శనివారం జరిగాయి. ట్రస్టు సభ్యులు జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నటరాజు, కోగింటి వారిపాలెం సర్పంచ్ నాగిరెడ్డి, శ్రీనివాసరావు, అంజనేయులు పాల్గొన్నారు.

జాషువాకు నివాళి

క్రోసూరు: జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గార్లపాటి దాసు శనివారం కేజీబీవీలో జరిగిన గుర్రం జాషువా జయంతి కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. చిలకా భాస్కరరావు, పులి మరియమ్మ, మరియదాసు, ప్రిన్సిపల్ ఇందిరా ప్రియదర్శిని, ఏఎన్ఎం విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

సమానత్వమే జాషువా ధ్యేయం

పెదకూరపాడు: ప్రజాకవి దర్శి శేషారావు శనివారం గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలను కచేరి సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. యార్డు మాజీ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాలరావు మాట్లాడుతూ సమాజంలోని అసమానతలపై తన కవిత్వంతో పోరాడిన గొప్ప వ్యక్తి జాషువా అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కమిటీ మాజీ చైర్మన్ అప్పారావు, ప్రతినిధులు అప్పారావు, సర్పంచ్ నాగేశ్వరరావు, కంచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: సమాజ జాగృతికి జాషువా రచనలు దోహదపడ్డాయని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో, రైల్వే స్టేషన్‌రోడ్ లోని గుర్రం జాషువా విగ్రహం వద్ద శనివారం నిర్వహించిన గుర్రం జాషువా జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జాషువా చిత్రపటానికి, విగ్రహానికి ఘన నివాళులర్పించారు.

జాషువా రచనలతో సమాజం జాగృతి

వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెండెం బాబురావు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ విజయ భాస్కర రెడ్డి, చల్లంచర్ల సాంబశివరావు, షేక్ మౌలాలి, రాయపాటి పురుషోత్తంరావు, అచ్యుత శివప్రసాద్, కృపారావు, యాసారపు బాబు పాల్గొన్నారు.

- కవికోకిల శ్రీ గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో యిర్మీయా అధ్యక్షతన శనివారం జాషువా జయంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు పాల్గొని, జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కళాసారధి నూతలపాటి సాంబయ్య రచించిన 'జీవన రేఖలు' అనే కవితా సంపుటిని ఆవిష్కరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్. సంస్థ కార్యదర్శి సురేష్ బాబు, ఉపాధ్యక్షులు ఏఎస్ఆర్ జక్కం, కోశాధికారి ప్రేమ్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

రైతులపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి బాలకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ధర్నాకు కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ అధ్యక్షత వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి బాలకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులైనా కూడా ఇంతవరకు అన్నదాత సుఖీభవ విధివిధానాలను ప్రకటన చేయలేదన్నారు. తహసీల్దార్ శ్రీనివాస చక్రవర్తికి వినతిపత్రం అందించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలమయ్య, ఎం.నరసింహారావు, ఆర్.పూర్ణచంద్రరావు, లక్ష్మీనారాయణ, జైభగత్, శివ, రాజకుమార్, అశోక్, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, సూర్య ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం

సత్తెనపల్లి: గర్భిణులు, తల్లిబిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందని సత్తెనపల్లి సీడీపీఓ టీ.శ్రీలత అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సత్తెనపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఆరుగురు గర్భిణులకు సామూహిక సీమంతం చేసి, ఫుడ్ స్టాల్, ఆకుకూరలు, ఫ్రూట్స్ తో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. సీడీపీఓ శ్రీలత అవగాహన కల్పించారు. ఏసీడీపీఓ టి.సంతోష్ కుమారి, సూపర్వైజర్లు ప్రమీల, అరుణ, ఆషా, అనంతలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థుల ఎంపిక

క్రోసూరు: క్రోసూరు మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్స్‌పల్ మేరీ సుజన్ శనివారం తెలిపారు. శుక్రవారం అమరావతిలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారన్నారు. అండర్ 19 విభాగంలో ఎం.సుధీర్, కె.సంతోష్, డి.గణేష్, పి.సాల్మన్‌రాజు, పి.నారాయణ ఎంపికై నట్లు చెప్పారు. నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో అండర్ 17 విభాగంలో ఎస్.శివగోపీ, జగదీష్‌రాం, అండర్ 14 విభాగంలో డి.కిరణ్, కె.సాత్విక్, దేవంద్ర, డి.అనిల్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికై నట్లు చెప్పారు. క్రీడాకారులను పాఠశాల ప్రిన్స్‌పాల్, పీఈటీ సీహెచ్ నరసింహారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం


మాట్లాడుతున్న తహసీల్దారు శ్రీనివాసయాదవ్

అచ్చంపేట: పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహసీల్దారు జి.శ్రీనివాసయాదవ్ అన్నారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్థానిక టీఎస్సార్ జెడ్పీ హైస్కూలు ఆవరణలో శనివారం సీడ్ బాల్స్ (విత్తన బంతులు)వెదజల్లే కార్యక్రమం నిర్వహించారు. సంస్థ జిల్లా నాయకులు సూరే వెంకట కోటిలింగం మాట్లాడుతూ తమ సంస్థ ఇంటర్నేషనల్ చైర్మన్ రవిచంద్రన్ ఆదేశాల మేరకు ప్రపంచ వ్యాప్తంగా ఒకే రోజు కోటి విత్తనాలతో కూడిన సీడ్ బాల్స్‌ను రోడ్ల పక్కన, అడవులు, స్కూల్ ఆవరణల్లో వెదజల్లడం జరుగుతుందని చెప్పారు. స్కూల్ హెచ్ఎం సీహెచ్ కల్యాణి, సంస్థ ప్రతినిధులు నాగేశ్వరరావు, పార్థసారథి, అప్పారావు, శ్రీనివాసరావు, లక్ష్మయ్య, నరశింహారావు, పద్మ, సుశీల, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సీడ్ బాల్స్

సత్తెనపల్లి: పర్యావరణ పరిరక్షణకు అవసరమైన సీడ్ బాల్స్‌ను వాసవి ఫ్యామిలీస్ క్లబ్ ఆధ్వర్యంలో తయారు చేయటం అభినందనీయమని న్యాయవాది డి. శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని వాసవి టవర్స్ లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు అనుబంధ సంస్థ వాసవి ఫ్యామిలీస్ క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ (విత్తన బంతులు)ను 5 వేలు శనివారం తయారు చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పోతుగంటి నరసింహారావు, కార్యదర్శి వనమా రాజ్యలక్ష్మి, కోశాధికారి సకలా శైలాజ, వాసవి మణికంఠ క్లబ్ అధ్యక్షుడు వనమా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కాశీ, జిల్లా అదనపు వైస్ గవర్నర్ అత్మకూరి వెంకట హరేరామ చెంచయ్య, న్యాయవాదులు తవ్వా హరనాథ్, నాయకులు రత్తయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు ఉన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

బెల్లంకొండ: నులిపురుగుల నివారణకు 1-19 సంవత్సరాల వయసు గల వారు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని చంద్రాజుపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి కె.వి. కోటేశ్వరరావు తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాల, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలను మింగించినట్లు తెలిపారు. శనివారం 5,592 మందికి మాత్రలు అందించినట్లు తెలిపారు. చంద్రాజుపాలెం జడ్పీ పాఠశాలలో మాత్రల పంపిణీలో వైద్యాధికారి పాల్గొన్నారు. అన్నీ గ్రామాలలో మధ్యాహ్న భోజనం తర్వాత వైద్య సిబ్బంది విద్యార్థులతో మాత్రలు మింగించినట్లు పేర్కొన్నారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగాలు కల్పించాలి

సత్తెనపల్లి: పట్టణంలో క్రీడా ప్రాంగణాన్ని క్రీడాకారులకు అందుబాటులో తేవాలని, ప్రభుత్వం స్కిల్ అసెస్మెంట్ త్వరితగతిన పూర్తి చేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు డిమాండ్ చేశారు. పట్టణంలోని పుతుంబాక వెంకటపతి భవన్ లో శనివారం జరిగిన భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక సమస్యలతో పాటు పట్టణంలోని యువకుల సమస్యలు, ఉపాధి గురించి చర్చించారు.అనంతరం భవిష్యత్తు కార్యక్రమాల గురించి చర్చించారు. నూతన కన్వీణింగ్ కమిటీని ఎన్నుకున్నారు. సత్తెనపల్లి పట్టణ కన్వీనర్‌గా వి.శ్రీనివాసరావును ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. జిల్లా సహాయ కార్యదర్శి జడ రాజ్ కుమార్, శివ నాగు , షరీఫ్ పాల్గొన్నారు.